క్రీడాకారులకు బంగారు భవిష్యత్

- క్రీడల్లో గెలుపోటములు సహజం - మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

బ్యాటింగ్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

దేవరకద్ర, ఫిబ్రవరి 18 : తెలంగాణలో క్రీడాకారులకు మంచి భవిష్యత్ ఉందని, చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తండ్రి ఆల రఘుపతిరెడ్డి, సోదరుడు ఆల శశివర్ధన్ రెడ్డి జ్ఞాపకార్థం డీపీఎల్ లీగల్ సీజన్-3 క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. క్రీడల్లో మంచి నైపుణ్యం సాధించి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు ప్రతి క్రీడాకారుడు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వహించిన నిర్వాహకులను ఆయన అభినందించారు. అనంతరం క్రీడాకారులను ఉత్తేజపర్చేందుకు కొద్ది సేపు బ్యాటింగ్ ఆడారు. కార్యక్రమంలో నాయకులు డోకూర్ నరేందర్‌రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, సత్యంసాగర్, శ్రీకాంత్, జహంగీర్, బాలరాజు, కొండరెడ్డి, రాధాకృష్ణ, సయ్యద్ జక్కి, నిర్వాహకులు పాల్గొన్నారు.

యువకులు క్రీడల్లో రాణించాలి

మరికల్, ఫిబ్రవరి 18 : యువకులు క్రీడల్లో రాణించాలని, క్రీడాకారులందరూ క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని సూర్యచంద్ర ఫౌండేషన్ చైర్మన్ సూర్యమోహన్ సూచించారు. ఆదివారం మండలకేంద్రంలోని సూర్యచంద్ర ఫౌండేషన్ కార్యాలయంలో కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ క్రీడాకారులకు టీ షర్టులను అందజేశారు. కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి, టైసన్, రామకృష్ణారెడ్డి, ఆంజనేయులు, మహేందర్, రఘు, జంగిడి ఆంజనేయులు, రామకృష్ణ, కుర్మన్న, సత్యన్న, హనీఫ్, రాజశేఖర్, సురేశ్, రవి, తరున్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

మార్మోగిన శివనామస్మరణ

- కనుల పండువగా శివపూజ

ఊట్కూర్, ఫిబ్రవరి 18 : శివ మాలధారణ స్వాముల శివ నామస్మరణ.. శరణు ఘోషతో శివ మహాపూజ కనుల పండువగా జరిగింది. మండలకేంద్రంలో ఆదివారం నిర్వహించిన శివ మహాపూజకు వివిధ గ్రామాల నుంచి శివ మాలధారణ స్వాములు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. గురుస్వాములు నేరడుగం సిద్ధిరామయ్య, ప్రభులింగం ఆధ్వర్యంలో శివ మాల ధారణ స్వాములు, భక్తులు మేళ తాళాలతో స్థానిక వీరభద్రేశ్వర ఆలయం నుంచి శివాజీనగర్, మెయిన్‌బజార్, భవానీమందిర్, బస్టాండ్ మీదుగా కలశ ఊరేగింపు నిర్వహించారు. వీరభద్రేశ్వర స్వామి ఆలయం దగ్గర ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా మంటపంలో శివుడికి రుద్రాభిషేకం, లింగాష్టకం, శివాష్టకం, ద్వాదశ జ్యోతిర్లింగ పూజ, మహా మంగళ హారతి నిర్వహించారు. గురుస్వామి రాము గౌడ్ భక్తబృందం సభ్యులు భక్తి గీతాలతో అలరించారు. వివిధ గ్రామాల నుంచి హాజరైన శివ స్వాములు, భక్తులకు నిర్వాహకులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎల్కోటి లక్ష్మి, పీఏసీసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, ఎంపీటీసీలు హన్మంతు, కోరం పద్మ పాల్గొన్నారు.

మరికల్ : బీరప్ప పల్లకీ నిర్వహిస్తున్న కురుమ, యాదవులు

ఘనంగా బీరప్ప పల్లకీసేవ

మరికల్, ఫిబ్రవరి 18 : కురుమయాదవులు ఐదేండ్లకు ఒకసారి జరుపుకొని ఎల్లమ్మ, బీరప్ప ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పాత కురమగేరి నుంచి బీరప్పస్వామి ఉత్సవ విగ్రహానికి పల్లకీ సేవ నిర్వహించారు. అనంతరం బండారు ఉత్సవం జరుపుకొని ఒకరిపై ఒకరు పసుపు చల్లుకున్నారు. ఉత్సవాల్లో కరీంనగర్ జిల్లా జిమ్మికుంట నుంచి వచ్చిన డప్పు కళాకారుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కాగా సోమవారం మండలకేంద్రంలో బీరప్ప బండారు ఉత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఊట్కూర్ : కలశ ఊరేగింపు నిర్వహిస్తున్న శివస్వాములు

ఘనంగా విగ్రహాల ప్రతిష్ఠాపన

మహ్మదాబాద్, ఫిబ్రవరి 18 : మండలంలోని సంగాయిపల్లి తండాల్లో మూడు రోజులుగా విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు కొనసాగుతున్నాయి. ఆదివారం తండాల్లో నూతనంగా నిర్మించిన ఆలయాల్లో శివలింగం, ఆంజనేయస్వామి, నవగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాలను తండా ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విగ్రహాల ప్రతిష్ఠాపన అనంతరం ఉమ్మడి మండల పలువురు నాయకులు ఆలయాల్లో కొలువుదీరిన శివలింగానికి, ఆంజనేయ స్వామి ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాలకు కేఎస్ఆర్ ట్రస్టు వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ, మాజీ ఎంపీపీ శాంతి, వేణుగౌడ్, తండా నాయకులు సుధాకర్, లక్ష్మణ్, శ్రీను, బాబు, చందర్, సక్రు, దేవీబాయితోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నేడు శివాజీ మహరాజ్ శోభాయాత్ర

జడ్చర్లటౌన్, ఫిబ్రవరి 18 : ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి సందర్భంగా అభయ సేన యూత్ శివాజీ సేవా ట్రస్ట్, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం జడ్చర్ల పట్టణంలో శివాజీ మహరాజ్ శోభాయాత్ర నిర్వహించనున్నట్లు ఆ సంస్థ సభ్యులు ఆదివారం ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటలకు శివాజీ మహరాజ్ విగ్రహానికి పాలాభిషేకం, పూజ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా రక్తదాన శిబిరం, మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం 5గంటలకు పాతబజార్ హనుమాన్ ఆలయం నుంచి నిమ్మబావి గడ్డ హనుమాన్ టీకిడి ఆలయం వరకు శోభాయాత్రను నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. శోభాయాత్రలో హిందూ బంధువులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

జడ్చర్లటౌన్, ఫిబ్రవరి18 : జడ్చర్ల మండలంలోని గంగాపూర్ శివారులో కారు, బైక్ ఢీకొన్న ప్రమాదంలో బీ శివకుమార్ (21) మృతి చెందాడు. జడ్చర్ల ఎస్సై చంద్ర మోహన్ కథనం మేరకు.. భూత్పూర్ మండలం తాటిపర్తి గ్రామానికి చెందిన శివకుమార్ తన మిత్రుడు చాపల శివకుమార్‌తో కలిసి శనివారం రాత్రి బైక్‌పై గంగాపూర్ లక్ష్మీచెన్నకేశవస్వామి జాతరకు వచ్చారు. ఆలయ దర్శనం అనంతరం తిరిగి బైక్‌పై వారు స్వగ్రామానికి వెళ్తుండగా గంగాపూర్ శివారులోనే ఎదురుగా వేగంగా వచ్చిన ఓ కారు ఢీకొన్నది. దీంతో బైక్‌పై వెళ్తున్న ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు గుర్తించి క్షతగాత్రులను చికిత్స నిమిత్తం జిల్లా దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ శివకుమార్ మృతి చెందాడు. మృతుడి తల్లి అలివేల ఫిర్యాదు మేరకు జడ్చర్ల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలి

నవాబ్‌పేట, ఫిబ్రవరి 18 : ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత కరెంటు పథకాన్ని వర్తింపచేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపతిసింగ్ కోరారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలల నిర్వహణ కోసం వచ్చే నిధులు కరెంటు బిల్లుల ఫెనాల్టీలు కట్టేందుకే సరిపోతున్నాయని, దీంతో పాఠశాలల కనీస వసతులు కల్పించేందుకు ఇబ్బందికరంగా మారిందన్నారు. టీఎల్ఎం మేళా కార్యక్రమాలతో ఖర్చులు తలకు మించిన భారంగా మారుతున్నాయని వివరించారు. టెట్ నిబంధనతో చాలా మంది సీనియర్ ఉపాధ్యాయులు ప్రమోషన్లకు దూరమవుతున్నారని, అలాంటి నిబంధనను వెంటనే నిషేధించాలని కోరారు. కనీసం ఐదు సంవత్సరాల గడువునిస్తూ తక్షణమే ప్రమోషన్లకు అనుమతించాలని ఆయన కోరారు.

ఎన్‌సీసీ విద్యార్థులకు సీ సర్టిఫికెట్ పరీక్ష

పాలమూరు, ఫిబ్రవరి18 : 8వ తెలంగాణ బెటాలియన్ ఎన్‌సీసీలో కళాశాల స్థాయి సీనియర్ డివిజన్, సీనియర్ వింగ్ ఎన్‌సీసీ క్యాడెట్స్‌కు ఆదివారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సీ సర్టిఫికెట్ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు జిల్లాలోని పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజినీరింగ్, ఎన్‌సీసీ విభాగాల నుంచి ఎస్‌డీ, ఎస్‌డబ్ల్యూ క్యాడెట్స్ హాజరై పరీక్ష రాశారు. ఈ సందర్భంగా పరీక్ష నిర్వహకులు, కమాండర్ కర్నల్ రాకేశ్, లెఫ్టెనెంట్ కర్నల్ లక్ష్మణ్‌గణేశ్ మాట్లాడుతూ చదువును, ఎన్‌సీసీని ఏకకాలంలో క్రమశిక్షణగా ముందుకు నడుస్తున్నందుకు అభినందలు తెలిపారు. మన దేశానికి ఈ రోజు క్రమశిక్షణ, దేశభక్తి, సేవాగుణం కలిగిన వారు, గొప్ప ఆలోచనలతో యువత నడవాలన్నారు. అనంతరం మిలిటరీ విభాగానికి సంబంధించిన మ్యాప్‌రీడింగ్, వెపన్‌ట్రైనింగ్, ఫీల్డ్ క్రాఫ్ట్, బ్యాటిల్‌క్రాఫ్ట్, డ్రిల్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో సుబేదార్ మేజర్ కుల్‌దీప్‌సింగ్, జేసీవో జర్నల్‌సింగ్, పీఐ స్టాఫ్, లెఫ్టెనెంట్ రామకృష్ణ, రాజేశ్వరి, వివిధ కళాశాల ఎన్‌సీసీ అధికారులు, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తనూర్‌లో బలభీములు

- ఉత్సాహంగా సందెరాళ్లు, గుబ్బలగుండు పోటీలు
- విజేతలకు నగదు బహుమతులు అందజేసిన ఆలయ కమిటీ

అయిజ, ఫిబ్రవరి 18 : అంతర్రాష్ట్ర సందెరాళ్లు, గుబ్బల గుండు, దొబ్బుడు గుండు, ఇసుక సంచులు ఎత్తు పోటీల్లో భీములు తమ బలాన్ని ప్రదర్శించారు. మండలంలోని ఉత్తనూర్ ధన్వంతరి వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన అంతర్రాష్ట్ర పోటీలకు తెలంగాణ, ఏపీ, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన బల భీములు తమ ప్రదర్శన చూపగా విజేతలను దేవస్థాన కమిటీ ప్రకటించింది. దొబ్బుడుగుండు ఎత్తు పోటీలో అయిజ మండలం, వెంకటాపురానికి చెందిన లాల్ బాషా 160 కేజీల బరువు ఎత్తి మొదటి స్థానంలో నిలువగా, రాజోళి మండలం, పచ్చర్ల గ్రామానికి చెందిన లాల్‌బాషా 130కేజీల బరువు ఎత్తి రెండోస్థానంలో నిలిచాడు.

కరాటేతో శారీరక, మానసిక ఆరోగ్యం

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

చిన్నారులకు బ్లాక్‌బెల్టులను అందజేస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్, ఫిబ్రవరి 18 : కరాటేతో శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తుందని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం మక్తల్ పట్టణంలో బాలికల ఉన్నత పాఠశాలలో డ్రాగన్ షోటోకాన్ కరాటే డు ఇండియా క్లబ్ వ్యవస్థాపకులు సాలం బిన్ ఉమర్ ఆధ్వర్యంలో చిన్నారులకు కరాటే పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులకు ఎల్లో, గ్రీన్, ఆరెంజ్, బ్లూ, మెరూన్, బ్రౌన్ బ్లాక్ బెల్టులను అందజేశారు. కార్యక్రమంలో కరాటే చీఫ్ ఎగ్జామినర్ అంబరీశ్, మాస్టర్లు సలీం, అంజప్రసాద్, విజయ్‌కృష్ణ, శేఖర్, అడ్వైజర్లు అంజయ్యఆచారి, జయశ్రీ, వెంకటేశ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేశ్, నరేందర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

మతాలు వేరైనా దేవుడు ఒక్కడే

- ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి



ఎమ్మెల్యే జీఎంఆర్‌తో ముస్లిం పెద్దలు

దేవరకద్రరూరల్, ఫిబ్రవరి 18 : మన దేశంలో ఎన్ని మతాలు ఉన్నా దేవుడు ఒక్కడే అని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆదివారం దేవరకద్ర మండలంలో బస్వాపూర్‌లో నూతనంగా నిర్మించిన మసీదు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రార్థనా మందిరాన్ని ప్రారంభించారు. ముస్లింలు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మన దేశంలో ఎన్నో మతాలు ఉన్నప్పటికీ, అన్ని మాతాల సారాంశం మాత్రం ఒక్కటేనని పేర్కొన్నారు. ఎవరెవరి సాంప్రదాయాల ప్రకారం వారు దేవున్ని కొలుస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

రామకృష్ణ పరమహంసకు నివాళి

అనురాగిణి ఆశ్రమంలో రామకృష్ణ పరమహంసకు నివాళులర్పిస్తున్న విద్యార్థులు

జడ్చర్లటౌన్, ఫిబ్రవరి 18 : రామకృష్ణ పరమహంస జయంతి సందర్భంగా జడ్చర్లలోని అనురాగిణి ఆశ్రమంలో సంస్కారభారతి ఆధ్వర్యంలో ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు రామకృష్ణ పరమహంస చేసిన సేవలను కొనియాడారు. బాల్యదశ నుంచి లలితకళ, చిత్రకళ, యోగా, ఆధ్యాత్మిక దైవభక్తి మార్గంలో ఆయన అనేక సేవలందించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో సంస్కారభారతి సభ్యులు గోనెల రాధాకృష్ణ, ఆశ్రమ నిర్వాహకులు, విద్యార్థులు ఉన్నారు.

పదో తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

వాగ్దేవి కళాశాలలో టాలెంట్ పరీక్ష రాస్తున్న పదో తరగతి విద్యార్థులు

పాలమూరు, ఫిబ్రవరి 18 : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల కళాశాలలో ఆదివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. ప్రశ్నాపత్రాలను వాగ్దేవి కళాశాల కరస్పాండెంట్ వెంకట్‌రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీసేందుకు పరీక్షలు ఉపయోగపడతాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ పరీక్షకు 3,245 మంది విద్యార్థులు హాజరు కాగా ప్రతిభకనబర్చిన విద్యార్థులకు మొదటి బహుమతి రూ.పదివేలు, రెండో బహుమతి రూ.ఐదు వేలు, మూడో బహుమతి రూ.మూడు వేలతోపాటు షీల్డ్ అందజేయనున్నట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి ప్రశాంత్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భరత్, నాయకులు నందు, ఈశ్వర్, శ్రీనాథ్, రాధిక, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీల్లో గురుకుంట భజన మండలి ప్రతిభ

గురుకుంట భజన మండలి సభ్యులకు నగదు బహుమతి అందజేస్తున్న నిర్వాహకులు

నవాబ్‌పేట, ఫిబ్రవరి18 : మండలంలోని గురుకుంట వీరాంజనేయ భజన మండలి సభ్యులు నాగర్‌కర్నూల్ జిల్లా బల్లానిపల్లి గ్రామంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లాస్థాయి భజన పోటీల్లో ప్రతిభ కనబర్చి ప్రథమ బహుమతి సాధించారు. బల్లానిపల్లి గ్రామంలో నిర్వహించిన పోటీల్లో గురుకుంట భజన మండలి సభ్యులు తమ పాటలతో అందరినీ ఆకట్టుకొని ఉమ్మడి జిల్లా స్థాయి విజేతగా నిలిచారు. అలాగే గురుకుంట గ్రామానికి చెందిన రిటైర్డ్ ఏఎస్సై సందిగారి నారాయణ ఉమ్మడి జిల్లా ఉత్తమ హార్మోనిస్టుగా ఎంపికయ్యాడు. భజన మండలికి నిర్వాహకులు నగదు బహుమతిని అందజేసి సన్మానించారు. ప్రతిభ కనబర్చిన భజన మండలి సభ్యులను మండల కళాకారులు, గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో భజనమండలి సభ్యులు నారాయణ, జంగయ్య, వెంకటయ్య, నర్సింహులు, రాములు, కిష్టయ్య, ఆనందం, శ్రీను, యాదగిరి పాల్గొన్నారు.

24న తిమ్మప్పస్వామి రథోత్సవం

కొనేరును శుభ్రపరుస్తున్న నిర్వాహకులు

నారాయణపేటరూరల్, ఫిబ్రవరి 18 : ఎ క్లాస్‌పూర్ తిమ్మప్పస్వామి జాతర ఉత్సవాల సందర్భంగా వివిధ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఆదివారం స్వామివారికి నిత్యమహాపూజ, పంచామృతాభిషేకం, అలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు. 23న శుక్రవారం రాత్రి స్వామివారి ప్రభోత్సవం, 24న శనివారం ఉదయం సుప్రభాతసేవ, అభిషేకం, శ్రీనివాస కల్యాణం, రాత్రి 12:30 గంటలకు స్వామివారి రథోత్సవం నిర్వహిస్తారు. 25న ఆదివారం స్వామివారి జాతర మహోత్సవం, స్వామివారి పాల ఉట్లు, 26న ఉదయం 11గంటలకు సత్యనారాయణస్వామి వ్రతం, సాయంత్రం పల్లకీసేవ కార్యక్రమాలతో ఉత్సవాలు ముగిస్తాయి. కాగా ఉత్సవాలకు సంబంధించిన నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

బొటానికల్ గార్డెన్‌లో గది ప్రారంభం

బొటానికల్‌గార్డెన్‌లో ప్రారంభిస్తున్న గదిని ప్రారంభించిన దాతలు

జడ్చర్లటౌన్, ఫిబ్రవరి 18 : జడ్చర్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలంగాణ బొటానికల్ గార్డెన్‌లో దాతల సహకారంతో గార్డెన్ పరికరాలు భద్రపరిచే గదిని ప్రారంభించారు. కళాశాలలో చదువుకున్న పూర్వవిద్యార్థులతోపాటు మరికొందరు దాతల సహకారంతో నిర్మించిన గార్డెన్ గదిని ఆదివారం పాలమూరు యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పీయచిన్నమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గార్డెన్‌లో ఉపయోగించే పరికరాలను భద్రపరిచేందుకు ఈ గదిని వినియోగించనున్నట్లు తెలిపారు. ఈ గదిని గుమ్మకొండ లక్ష్మమ్మ గార్డెన్ ఎక్యూప్‌మెంట్స్ గదిగా నామకరణం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో గార్డెన్ సమన్వయ కర్త డాక్టర్ సదాశివయ్య, పరిశోధక విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, దాతలు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి, బ్యాంకులు, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్లు మరియు ప్రభుత్వ ప్రకారములన్నింటికీ ఇందుమూలముగా తెలియజేయడమేమనగా, నా క్లయింట్లు 1) శ్రీ సొంతపు నరసింహ మూర్తి తండ్రి సొంతపు కిష్టయ్య వయస్సు 55 సం॥లు, నివాసం నారాయణపేట టౌన్ మరియు జిల్లా. మరియు 2) శ్రీ ఎస్. అవినాష్ తండ్రి సురేష్, వయస్సు 42 సం॥లు, నివాసం నారాయణపేట టౌన్ మరియు జిల్లా. అను వారు నారాయణపేట జిల్లా, నారాయణపేట మండలం, చిన్న జట్రం గ్రామ శివారులో సర్వే నెం.27ఈ/1/1 లో 36 గుంటల భూమిని, (హద్దులు తూ: కనకప్ప గాలి భూమి, ప: నారాయణపేట నుండి మహబూబ్‌నగర్ మెయిన్ రోడ్డు, ఉ: శ్రీనివాసులు గాలి భూమి, ద: సాయప్ప గాలి భూమి) కొనదలచి ఆ భూమి యొక్క యజమాని మరియు పట్టాదారు అయిన శ్రీ రేనివట్ల బాలప్ప తండ్రి కతలప్ప, వయస్సు 48 సం॥లు, నివాసం చిన్న జట్రం గ్రామం, నారాయణపేట మండలం, నారాయణపేట జిల్లా. అను వారి వద్ద విక్రయ ఒప్పందము (agreement for sale) కుదుర్చుకొని అందుకు సంబంధించిన అగ్రీమెంట్లు వ్రాసుకోలుచుకున్నారు. ఐతే పై తెలిపిన పట్టాదారు పై తెలిపిన తన పేరిట పట్టా గల భూమికి సంబంధించి తాను ఇంతకు ముందు ఎలాంటి క్రయ విక్రయాలు గాని, తాకట్టులు గాని, తనఖాలు గాని, విక్రయ ఒప్పందాలు గాని, సెటిల్మెంట్లు గానీ, ఇతరత్రా ఎలాంటి లావాదేవీలు గాని జరపలేదని నా క్లయింట్లకు తెలిపినారు. కాబట్టి పదరు ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు అధికారాలు ఉన్నా లేదా పై తెలిసిన ఆస్తిని నా క్లయింట్లు కొనుగోలు చేయడంలో ఎవరికైనను ఏవైనా చట్టపరమైన అభ్యంతరాలు ఉన్నచో, తమ అభ్యంతరాలను సంబంధిత డాక్యుమెంట్లతో పాటు ఈ ప్రచురణ తేదీ నుండి పదిహేను రోజుల లోపు దిగువ తెలుపబడిన అడ్రసేటును సంప్రదించి తెలుపగలరు. నిర్ణీత సమయంలోగా చెల్లుబాటు అయ్యే మరియు చట్టబద్ధమైన ఆక్షేపణలు ఏవి రానిపక్షంలో, సదరు ఆస్తిని నా క్లయింట్లు ఎలాంటి అభ్యంతరాలు లేదా థర్డ్ పార్టీ క్లెయిములు లేవని భావిస్తూ, కొనుగోలు చేయడం జరుగును మరియు ఆ తరువాత ఎలాంటి ఆక్షేపణలు పరిగ్గా, అవి అంగీకరించబడవు.

శ్రీ మల్లికార్జున్ & సురేంద్రాచారి, న్యాయవాదులు
#1-6-41/12, సత్యసాయి కాలనీ,
నారాయణపేట టౌన్ మరియు జిల్లా .
సెల్: 8977619064, 9440393742.

బాధ్యతలు స్వీకరించిన మాగనూరు ఎస్సై

బాధ్యతలు స్వీకరించిన అబ్దుల్ ఖాదర్

మాగనూరు, ఫిబ్రవరి 18 : మాగనూరు ఎస్‌హెచ్‌వోగా (ఎస్సై) ఎండీ అబ్దుల్ ఖాదర్ ఆదివారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇంతకుముందు జోగుళాంబ గద్వాల జిల్లా రాజోళి ఎస్సైగా పనిచేస్తూ బదిలీపై మాగనూర్‌కు వచ్చారు. ఇంతకు ముందు మాగనూర్ ఎస్‌హెచ్‌వోగా విధులు నిర్వర్తించిన ఎస్సై మల్లేశ్ నాగర్‌కర్నూల్ జిల్లా వీఆర్‌కు బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్సై అబ్దుల్‌ఖాదర్ మాట్లాడుతూ మాగనూరు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తామని, ప్రజలు కూడా శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా సహకరించాలని సూచించారు.

కరాటే విద్యార్థులకు బెల్టుల ప్రదానం

కొత్తకోట, ఫిబ్రవరి 18 : పట్టణంలోని పాత జూనియర్ కళాశాల ఆవరణలో గాడ్స్ ఆన్ వారియర్స్ ఆధ్వర్యంలో కరాటే విద్యార్థులకు ఆదివారం కరాటే గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌కె నబీ మాట్లాడుతూ కరాటే ఆత్మరక్షణకు ఆరోగ్యానికి ఎంతో అవసరమని, కరాటే పోటీలకు అంతర్జాతీయ స్థాయిలో ప్రాధాన్యత లభించిందన్నారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన నేతలతో విద్యార్థులకు సర్టిఫికెట్లు, బెల్టులను అందజేశారు. కార్యక్రమంలో గొల్లబాబు, భరత్‌భూషణ్, ఖాజామైనొద్దీన్, మిషేక్, నరేందర్‌రెడ్డి, బోయేజ్, లతీఫ్, సాజద్‌అలీ, మాస్టర్లు జహీర్, జాఫర్, సాధిక్, హరీశ్ యాదవ్, జహంగీర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ఉద్యోగులు, కార్మికులు పని చేసే సిబ్బంది కోసం దయచేసి మమ్మల్ని సంప్రదించండి
సురక్షిత అసోసియేట్ మ్యాన్‌పవర్ సర్వీసెస్
న్యూటౌన్ మహబూబ్‌నగర్. అందుబాటులో ఉన్న వర్గాలు. కంప్యూటర్ ఆపరేటర్లు క్యాషర్లు, సేల్స్ మ్యాన్, రిసిప్షన్లు, ఆఫీస్ బాయ్స్, ఆఫీస్ స్టాఫ్, నర్సులు, డ్రైవర్లు మరియు మొదలైనవి. సంప్ర॥
8142193223, 9573960205.
NT-MBNR

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319440-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

అ'పూర్వ' సమ్మేళనం

సమావేశమైన 2005-06 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు

రాచాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో అధ్యాపకులను సన్మానిస్తున్న పూర్వవిద్యార్థులు

కోయిలకొండ, ఫిబ్రవరి 18 : మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో 2005-06లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు నాటి అనుభూతులను నెమరువేసుకొని ఆటాపాటలతో సరదాగా గడిపారు. అంతకుముందు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించి తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధి తగిన సహకారం అందిస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో నాటి గురువులు, ప